# మండల యూత్ అధ్యక్షుడి కుమారుని పుట్టినరోజు హాజరైన ఎమ్మెల్యే దొంతి.

**చిన్నారున్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**



ఖానాపురం మే 28 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజుఅనూష దంపతుల కుమారుడి పుట్టినరోజు వేడుకకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ఎలగందుల రుద్రాన్స్ నందన్ పై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, పీసీసీ సభ్యులు పెండం రామానంద్, సోంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పసునూరి (పులి) వెంకన్న, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడె%శీ% ఎలాగౌడ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్, ఎడ్ల బిక్షంరెడ్డి, ఎస్కే లాల్ సాబ్, జాటోత్ నరసింహనాయక్, పిండి కుమార్, బొమ్మగాని నవీన్ గౌడ్, గుగులోతు రాజు, కొనుకటి రాజు, నాయకులు మండవ ప్రసాదరావు వేములపల్లి వెంకటప్రసాదరావు, జ ాటోత్ పూల్యానాయక్, ఎలగందుల దేవేందర్, కోరే రాములు, వల్లే రవి, కుందనపెల్లి జానయ్య, కుందనపెల్లి సంపత్, మీసం రవీందర్, ప్రవీణ్, మహేష్, రమేష్, తులసియా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ ఉపసర్పంచ్ మృతి.

**మృతదేహంపై పూలమాల వేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**





ఖానాపురం మే 28 (వుదయం ప్రతినిధి) మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ భూక్య రెడ్యానాయక్(68) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు కావట్టి రమేష్, ఎడ్ల భిక్షంరెడ్డి, నాయకులు కోరే రాములు, వల్లే రవి, కుందనపెల్లి జానయ్య, కుందనపెల్లి సంపత్, మీసం రవీందర్, ప్రవీణ్, మహేష్, రమేష్, తులసియా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుదలను చూసి ఓర్వలేక బిజెపి పైన కాంగ్రెస్ విమర్శలు...

**: ఎన్ ఎం సి బిజెపి అధ్యక్షులు**



కుత్బుల్లాపూర్, మే 28,(వుదయం ప్రతినిధి),బిజెపి ఎదుగుదలను ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఎన్ఎంసి బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో జై హింద్ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కార్పొరేషన్ లోకి స్వాగతిస్తున్నామని కానీ ఇక్కడున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు నీచ బుద్ధితో బిజెపి ఆపరేషన్ సింధూర్ విజయాన్ని రాజకీయం చేస్తుందని విమర్శలు చేయటం హాస్యాస్పదం అని కార్పొరేషన్ పాలకమండలి పదవి కాలం పూర్తయి దాదాపు 4 నెలలు కావస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవి కాలం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎలక్షన్లు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలన గాలికి వదిలేసిన బిజెపి పైన బురద చల్లుతున్నారని కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో కనీసం జవాన్లకు బులెట్ ప్రూఫ్ జాకెట్లు కూడా సమకూర్చలేదని ఆస్థితి నుండి దేశ ఆయుధ సంపత్తిలో అగ్రదేశాల సరసన మేకిన్ ఇండియా ద్వారా దూసుకెళుతున్న సంగతి దేశ ప్రజలకు తెలుసు అని గప్పాలు కొట్టడం మానే ఇకనైనా దేశ సమగ్రత సార్వభౌమాధికారాన్ని నిలబెట్టుకునే ప్రతి అంశంలోనూ ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించాలని, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు దేశం ఫస్టు పార్టీ అనేది లాస్ట్ అని భావిస్తూ సరిహద్దులో అహర్నిశలు దేశ భద్రతకు పాటుపడుతూ ఆపరేషన్ సిందూర్, విజయవంతంగా నిర్వహించిన దేశ సైనికులకు మేమున్నామనే భరోసాను భద్రతను కల్పించడానికి తిరంగా ర్యాలీలను నిర్వహిస్తుంటే ఓర్చుకోలేని కాంగ్రెస్ నాయకులు ఆపరేషన్ సింధూరను రాజకీయంగా వాడుతున్నారనే అసత్య ప్రచారానికి తెరలేపడం జరిగిందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కనీసం జవాన్లకు సరియైన బూట్లు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్స్ అందించలేదని, దేశ భద్రత విషయంలో కూడా కుంభకోణాలు చేస్తూ దాదాపు 60 సంవత్సరాలు పరిపాలించిన అవినీతి కాంగ్రెస్ ఇప్పుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో 10 సంవత్సరాల లోనే ప్రపంచంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేస్తున్న భారతీయ జనతా పార్టీ పైన దేశ భద్రత విషయంలో విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, జాతీయ జెండాని పార్టీ జెండాలను ఒకేలా చూసే కాంగ్రెస్ వారు జాతీయ జెండాకు అవమానం రేపటి జై హింద్ కార్యక్రమమే చెప్తూనే కాంగ్రెస్ పార్టీ జెండాలతో కార్యక్రమం చేయడం సిగ్గుచేటు అని ఇప్పటికైనా స్థానిక కాంగ్రెస్ నాయకులు బిజెపి పైన విమర్శలు చేయకుండా అభివృద్ధి, ప్రజా సమస్యల పైన దృష్టి సారించాలని వారు తెలిపారు.

# పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదు

**-తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్**



హైదరాబాద్ మే 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీపార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకోమని తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇకపై..తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అనుమతి తప్పనిసరి**: పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.

## వివాహ శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబ



మధిర మే 28 (వుదయం ప్రతినిధి): మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న గద్దల అభిలాష్, మెర్సీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో దోమాందుల సామేలు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లెపోగు సత్యానందం, కంచెపోగు లాజరు, శ్రీను, మోదుగు సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు



పెద్దపల్లి జిల్లా: మే, 28, (వుదయం ప్రతినిధి)కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన మీర్జాంపేట గ్రామంలో బోనాలు ఉత్సవాలు మరియు కాటమయ్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించగా, ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజాకార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, భక్తులు సందడి చేశారు. గ్రామస్థుల సౌకర్యార్థం అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.

## తెలుగు జాతి గౌరపడే మహనీయుడు ఎన్టీఆర్

**– డోర్నకల్ ఎన్టీఆర్ అభిమానులు**



మే 28 (వుదయం ప్రతినిధి) డోర్నకల్: తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని అభిమానుల ప్రతినిధి రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగు జాతి గర్వపడే విధంగా,తెలుగు జాతి వీరత్వాన్ని దశదిశలా ఎన్టిఆర్ చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం,మాజీ కౌన్సిలర్ పోటు జనార్దన్, తాళ్లూరి హనుమంతరావు, మల్లం అనిల్, మోహన్ రావు,మాదా శ్రీనివాస్,శీలం శ్రీనివాస్,గాజుల వేణుగోపాల్, ఏపూరి రమణయ్య, ఎన్టీఆర్ అభిమాని శ్రీనివాస్ యాదవ్, కృష్ణ, మల్లేశం, ఉపేందర్, మాజీ ఎంపిటిసి శంకర్, కుటుంబరావు, తదితరులున్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తుంగతుర్తి/శాలిగౌరారం, మే 28, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని మనిమద్దె గ్రామానికి చెందిన కొండ్రాసి పున్నమయ్య ఆకస్మాత్తుగా ఈ మధ్యకాలంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న అతని 10వ తరగతి స్నేహితులు పున్నమయ్య భార్యకు (20000 )ఇరవై వేయిల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటగిరి రమేష్, దాసరి సత్యనారాయణ, వేముల రమేష్, రాచకొండ గణేష్ , ఇతర మిత్రులు పాల్గొన్నారు.

# తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్




హైదరాబాద్, మే 28: తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార?ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు...

**యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై చర్య తీసుకోవాలి...**



కోరుట్ల మే 28 (వుదయం ప్రతినిధి) మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కోరుట్ల మైనార్టీ సోదరులు పేర్కొన్నారు బుధవారం మహమ్మద్ ప్రవక్త పై యూట్యూబర్ చిలుక ప్రవీణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జామితే ఐలే హదీస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా అన్వర్ సిద్దీఖీ మాట్లాడుతూ చిలుక ప్రవీణ్ యూ న్యూస్ అనే యూట్యూబ్ ఛానల్ నడుపుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఇస్లాం మొహమ్మద్ ప్రవక్త (సల్లెల్లా హు అలైవ్ స్లాం) పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు ప్రవక్త 14 వివాహాలు చేసుకున్నారని యూట్యూబ్లో తప్పుగా ప్రచారం చేస్తున్నాడని 90 సంవత్సరాల వయసులో 25 సంవత్సరాల యువతిని వివాహం చేసుకున్నాడని అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆరోపించారు దీంతో ముస్లింలు మనోభావాలు దెబ్బతినే లాగా ఉన్నాయని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లాగా ఉన్నాయిని ఆరోపించారు దీనిపై ప్రవీణ్ ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు అలాగే మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్ లను నియంత్రించాలని నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు పెట్టాలన్నారు ఈకార్యక్రమంలో జామితే ఐలే హదీస్ పట్టణ కమీటి సభ్యులు ఫారుక్ అలీం మీర్జా బాబా షకీల్ ఇర్ఫాన్ బాషు బాయ్ యూసుఫ్ న్యాయవాదులు మాజార్ ఫసీ ఉద్దిన్ మహమ్మద్ వకీల్ భారీ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య



కోరుట్ల మే 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండల నూతన తహసీల్దార్ కృష్ణ చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ధర్మపురి తాహసిల్దార్ విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా కోరుట్ల మండల తాహసిల్దార్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు

# ఫలించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి..

**-పటాన్చెరు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం 200 కోట్ల రూపాయల నిధుల మంజూరు**
**త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ మే 28, (వుదయం ప్రతినిధి): మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పటాన్చెరులో ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఏర్పాటు కోసం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 993 లో 25 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక వసతులు అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటయ్యే రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు.



కుత్బుల్లాపూర్, మే 28,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందని, అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘువేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్,బొర్రా దేవి చందు ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాక్ సరిహద్దులోని నాలుగు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

న్యూ ఢిల్లీ మే 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీబీపహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ సరిహద్దులోని నాలుగు రాష్ట్రాల్లో రేపు మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జమ్ము కశ్మీర్ పంజాబ్ రాజస్థాన్ గుజరాత్ )లో రేపు సాయంత్రం మాక్ డ్రిల్స్ ఉంటాయని తెలిపింది. ఆ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇదిలా ఉండగా పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మే 7-8 తేదీల్లో దేశవ్యాప్తంగా సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో దేశవ్యాప్తంగా 244 జిల్లాలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, అలాగే కశ్మీర్, గుజరాత్, హర్యాణా, అస్సాం వంటి రాష్ట్రాల్లో ఈ డ్రిల్స్ జరిగాయి. యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి అవగాహన కల్పించడం ఈ డ్రిల్స్ లక్ష్యంగా అధికారులు పేరొన్నారు.